01ATP16F_01ATP16F.qxd 16-10-2024 PM 10:41 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 17 అక్టోబర్ 2024 పేజీలు : 04

హెచ్ఎల్‌సీ ఆధునీకరణ వెంటనే చేపట్టి ఏడాదిలోపు పూర్తి చేయాలి

-హంద్రీనీవా ఆయకట్టుకు నీరిచ్చి చెరువులు, కుంటలు నింపాలి -సామూహిక బిందు సేద్య పథకం పూర్తి చేసి డ్రిప్పులు, స్ప్రింక్లర్లు ఇవ్వాలి -బస్సు యాత్రలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

బస్సు యాత్రలో భాగంగా ఉరవకొండలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టి ఏడాదిలోపు పూర్తి చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. జిల్లాలో జలవనరుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి చేపట్టిన బస్సు యాత్ర బుధవారం వజ్రకరూరు, ఉరవకొండలో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో వి.రాంభూపాల్ మాట్లాడుతూ హంద్రీనీవా ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చి, చెరువులు, కుంటలు నింపాలని, ఉంతకల్లు జలాశయం నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని, భైరవానితిప్ప ప్రాజెక్టుకు జీడిపల్లి నుండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలన్నారు. సామూహిక బిందు సేద్యం పథకాన్ని పూర్తి చేసి అర్హులందరికీ డ్రిప్, స్ప్రింక్లర్లను రాయితీతో అందించాలన్నారు. శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల నిర్వహణకు నిధులు కేటాయించాలని, రెగ్యూలర్ సిబ్బందిని నియమించాలని, చెరువులు, కుంటలు నింపేందుకు అనుసంధాన చర్యలు చేపట్టాలన్నారు. పీఏబీఆర్ జలాశయం నుండి కుడి కాలువకు నీరు ఇచ్చి 49 చెరువులు నింపాలన్నారు. జిల్లాలో తాగునీటి పథకాలకు ప్రతి సంవత్సరం హంద్రీనీవా ద్వారా 10 టీఎంసీల నీటిని కేటాయించాలని, తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఆయకట్టుకు సకాలంలో నీరు అందక పంటలు పెట్టక రైతులు, కూలీలు పనులులేక వలస పోతున్నారన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో వ్యవసాయ కార్మికులు అనేక మంది మృతి చెందడం, తీవ్ర గాయాలు కావడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కువ మంది మహిళా కూలీలున్నారన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాలువల్లో జంగిల్ క్లియరెన్స్, రిపేర్లు చేపట్టకపోవడంతో ఏ ప్రభుత్వం వచ్చినా వ్యవసాయ కార్మికుల బాధలు తీరడంలేదని వాపోయారు. బస్సు యాత్రలో ప్రజా నాట్య మండలి కళాకారుల పాటలు అందరినీ ఆకట్టుకొని ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఉరవకొండ ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్, విడపనకల్లు మండల కార్యదర్శి విరుపాక్షి, నాయకులు జ్ఞానమూర్తి, సీఐటీయూ నాయకులు నాగవేణి, రామాంజినేయులు నాయక్, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

❖ లైన్ల బలోపేతానికి చర్యలు ❖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి ❖ అర్హుల దరఖాస్తులను సత్వరం ఆమోదిస్తాం
❖ లోఓల్టేజ్ సమస్యను అధిగమిస్తాం ❖ సోలార్ విద్యుత్‌లో అనంత అగ్రగామిగా నిలపడమే లక్ష్యం
❖ ఆటంకం లేకుండా రెతులకు ఉచిత విద్యుత్ సరఫరా ❖ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు
❖ ఎపిఎస్‌పిడిసిఎల్ అనంతపురం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు కె.సంపత్‌కుమార్

అనంతపురం, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి

"ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం. లైన్ల బలోపేతానికి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తును పెండింగ్‌లో లేకుండా చేస్తాం. జిల్లా వ్యాప్తంగా లోఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తాం. సోలార్ విద్యుత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అనంతపురం జిల్లాను దేశంలోనే అగ్రగామిగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటూ పారదర్శకంగా ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులను నిర్వహిస్తాం." అని ఎపిఎస్‌పిడిసిఎల్ అనంతపురం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు కె.సంపత్‌కుమార్ తెలిపారు. బుధవారం వార్త దినపత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటరూ వ్యలో మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

ఎస్ఇ కె.సంపత్‌కుమార్

వార్త : మీ విధుల అంకితభావానికి ఎన్నో అవార్డు వరించాయి..?

ఎస్ఇ : అవును, చాలా అవార్డులు వచ్చాయి. కదిరిలో పని చేస్తున్న సమయంలో 22 ఎకరాల్లో చెట్లను నాటించాను. ప్రస్తుతం అది హరిత వనంలా మారింది. పచ్చదనంలో రాష్ట్రంలోనే ప్రథమ అవార్డు వచ్చింది. ఈ ఘటన తాను ఎప్పటికీ మరిచిపోలేను. 2001 నుంచి 2007 సంవత్సరం వరకు ఉత్తమ డిఇగా అవార్డులు అందుకున్నాను. వివాదస్పద ప్రాంతాల్లో సమర్థవంతంగా పని చేయడంలో ఉత్తమ ఉద్యోగిగా చాలా అవార్డులు వచ్చాయి. ముదిగుబ్బ వంటి ప్రాంతాల్లో రాత్రింబవళ్లు పని చేయడంతో అక్కడ ప్రస్తుతం మెరుగైన విద్యుత్ అందుతోంది. ఏడు సార్లు ఉత్తమ ఎఇ, ఎడిగా అవార్డులు, నాలుగు సార్లు ఉత్తమ డిఇగా అవార్డులు వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రరాష్ట్రాల సమయంలో ఇంటి బయట మీటర్లను బిగించడంలో రాష్ట్రంలోనే ప్రథమస్థాయి అవార్డు దక్కింది. ఈ విషయాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. తెలంగాణాలోని ఆదిలాబాద్‌లో ఎస్ఇగా పని చేసే సమయంలో రాష్ట్రంలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 2వ స్థానానికి తీసుకొచ్చాను. అవార్డుల కోసం కాకుండా విధుల పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి. ఆ ఉద్దేశ్యంతోనే పని చేశాను. చేసిన మంచి పనులకు గుర్తింపు వాతంటఅవే వస్తాయి.

ఎపిఎస్‌పిడిసిఎల్ అనంతపురం జిల్లా కార్యాలయం

హరిత వనంలా మారిన కదిరి కార్యాలయ పరిసర ప్రాంతం

వార్త : మీ గురించి చెబుతారా..?

ఎస్ఇ : నేను వ్యవసాయ, రాజకీయ కుటుంబం నుంచి వచ్చాను. కొమ్ము వీరప్ప, కొమ్ము గంగులమ్మ నా తల్లిదండ్రులు. కదిరి ప్రాంతానికి చెందిన వ్యక్తిని. నా ప్రాథమిక విద్యాభ్యాసం అంతా కదిరిలోనే సాగింది. నా కుటుంబ నేపథ్యం వ్యవసాయంతో పాటు రాజకీయం కూడా. చిన్న నాటి నుంచి నా తల్లిదండ్రుల ద్వారా నాయకత్వపు లక్షణాలు వచ్చాయి. పేదలకు సాయం చేయడం, సమాజంలో సేవాభావంతో ఉండడం వంటి లక్షణాలు నా కుటుంబం నేర్పిన అలవాట్లు. చదువుతున్న సమయంలోను, ఉద్యోగం చేస్తున్న సమయంలోను ఎప్పుడూ సేవా భావంతో ఉంటున్నాను.

వార్త : మీ చదువు ఎక్కడ సాగింది..?

ఎస్ఇ : కదిరిలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తయ్యింది. అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాను. అనంతరం 1991లో బీటెక్ పూర్తి చేశాను.

వార్త : మీ ఉద్యోగ ప్రస్థానం ఎక్కడి నుంచి ప్రారంభమయ్యింది..?

ఎస్ఇ : 1991 సంవత్సరంలో బుక్కరాయసముద్రంలో ఉద్యోగంలో చేరాను. అక్కడి నుంచి కదిరికి ఎఇగా వెళ్లాను. 1999లో ఎడిగా పదోన్నతి వచ్చింది. 2007 సంవత్సరంలో డిఇగా పదోన్నతితో హిందూపురంలో పని చేశాను. అనంతపురంలో డిఇగా 10 సంవత్సరాలు పని చేశాను. అనంతరం రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాలో ఎస్ఇగా పని చేశాను. అక్కడి నుంచి తిరుపతిలో పని చేశాను. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఎస్ఇగా పని చేస్తున్నాను.

వార్త : మీరు పని చేసిన ప్రతి చోటా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు..? అందుకు కారణం..?

ఎస్ఇ : విధుల పట్ల అంకితభావంతో పని చేస్తాను. తోటి సిబ్బంది, ప్రజల సహకారంతో పని చేస్తాను. అందుకు మంచి ఫలితాలు వస్తాయి. అలా వచ్చిన ఫలితాలే గుర్తింపు తెస్తున్నాయి. తెలంగాణా రాష్ట్రంలోని అదిలాబాద్ జిల్లాలో ఎస్ఇగా పని చేశాను. రాష్ట్రంలోనే చివరి స్థానంలో ఉన్న అదిలాబాద్ మొదటి స్థానానికి వచ్చింది. సమస్యను గుర్తించి వాటికి మంచి పరిష్కార మార్గాలు ఆలోచిస్తే చాలు మంచి ఫలితాలు వస్తాయి.

వార్త : ప్రస్తుతం విద్యుత్ శాఖ మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఎస్ఇ : జిల్లాలో మొత్తం 17.56 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 12.35 లక్షల గృహ కనెక్షన్లు, 3.40 లక్షల విద్యుత్ కనెక్షన్లు, 1.70 లక్షల వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి. 44 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. 16వేల కనెక్షన్లు దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా పెండింగ్ దరఖాస్తును పరిష్కరిస్తాం. కనెక్షన్లు తక్షణమే మంజూరు చేస్తాం. విద్యుత్ లైన్ల బలోపేతానికి కృషి చేస్తున్నాం. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాకు యత్నిస్తున్నాం. లోఓల్టేజ్ సమస్యను అధిగమిస్తున్నాం.

వార్త : ఉద్యోగుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

ఎస్ఇ : ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం. ఉద్యోగుల పదోన్నతులు, బదిలీల విషయంలో పారదర్శకంగా పని చేస్తున్నాం. కారుణ్యనియామకాలను త్వరితగతిన చేపడుతున్నాం. ఉద్యోగులు ఏ సమస్య ఉన్నా సరే తనను కలిస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తాం. ఒక కుటుంబ సభ్యుడిలా ఉద్యోగులతో మెలుగుతూ విధులను నిర్వర్తించేందుకు యత్నిస్తున్నాను.

వార్త : ప్రజలకు ఇచ్చే సందేశం ఏమిటి..?

ఎస్ఇ : విద్యుత్‌ను పొదుపుగా వాడండి. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టండి. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించండి విద్యుత్ చౌర్యానికి పాల్పడడం నేరం. ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటాం. ఏ సమస్య ఉన్నా తమ ప్రాంతీయ విద్యుత్ శాఖ కార్యాలయాలకు వెళ్లి అక్కడి అధికారులకు చెప్పండి. అక్కడ పరిష్కారం కాకుంటే నా వద్దకు రండి. సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుకోండి. తమ శాఖ అధికారులకు సహకరించి ప్రజలు నాణ్యమైన విద్యుత్‌ను పొందేందుకు కృషి చేయాలని కోరుతున్నాను.

జడివానలోనూ పల్లె పండుగ కార్యక్రమం

- ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు.. మరోవైపు సమస్యలు తెలుసుకుంటూ సాగిన కార్యక్రమం
- 60 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ - గ్రామాల అభివృద్ధి నా ధ్యేయం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ, జడి వానలోను లెక్క చేయకుండా, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో ఎన్‌డిఏ ప్రభు త్వం చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేడాపురం గ్రామంలో జరిగిన కార్యక్రంలో పాల్గొన్నారు. బుధవారం, ఎమ్మెల్యే పరిటాల సునీత తమ గ్రామాన్ని సందర్శిస్తారని సమా చారం తెలియడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మేడాపురం పంచాయితీ కేంద్రంలో 60 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓవైపు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూనే, ఇంకోవైపు ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులంతా వర్షంలో గొడుగులతో వచ్చి, ఎమ్మెల్యే సునీత దృష్టికి తమ సమస్యలు తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు వంటి సమస్యలను ఎక్కువగా ఎమ్మెల్యేని అడిగారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్నా.. పింఛన్లు, రేషన్‌కార్డులు తొలగించారని వాపోయారు. ప్రతి ఒక్కరితో సమస్యలు తెలుసుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటిపట్టాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. గ్రామంలో 60 లక్షలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, త్వరలో గ్రామంలోఓ ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గానికి 25 కోట్లు వచ్చాయని, ఈ పనులన్నీ పూర్తైన తర్వాత మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో తాము ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజల సమస్యలు వింటున్న పరిటాల సునీత

విశిష్ట సంస్థలు అనంతపురంకు రావడం నగరాభివృద్ధికి చిహ్నం

- టిడిపి ఎమ్మెల్యేలు దుగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు

వైభవ్ జ్యువెలరీ షాపును ప్రారంభిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

విశిష్ట సంస్థలు అనంతపురంకు రావడం అనంత నగరాభివృద్ధికి చిహ్నమని తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులు అన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని రాజు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రసిద్ధ జ్యువెలర్స్ అయిన వైభవ్ జ్యువెలరీ 16వ బ్రాంచ్ షోరూంను వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో నగర వాసులకు సుపరిచితమైన వైభవ్ జ్యువెలరీ షోరూమ్ నగరంలో ప్రారంభించి 916 రకాల ఆభరణాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో వైభవ్ జ్యువెలరీ ఏర్పాటుకు కృషి చేసిన జ్యువెలరీస్ యజమాని భారత మల్లికార్జునకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం షోరూం యజమాని మాట్లాడుతూ కోస్తా ఆంధ్ర, తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆదరాభిమానాలతో విశాఖపట్టణం, గాజువాక, గోపాలపట్నం, అనకావల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, దిల్సుక్‌నగర్, ఎ.ఎస్.రావు నగర్, మంచిర్యాల, తెలంగాణలో 16 బ్రాంచ్‌లతో ఉత్తమ నాణ్యత మరియు అనువైన ధరలతో విభిన్న డిజైన్లతో బంగారు ఆభరణాలు, వజ్రాభరణాలు, ప్లాటినం, రత్నాలు, వెండి ఆభరణాలు, పూజా వస్తువులతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిందని పేర్కొన్నారు. అనంతరం "మన అనంతపురం గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" డ్రాలో గెలుపొందిన 10 మంది విజేతలకు ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, ఐటిసి డీలర్ గోరంట్ల సుబ్బరాయుడుశెట్టి, వైభవ్ సంస్థల హోల్టైమ్ డైరెక్టర్ సాయికీర్తన గ్రంధి, సిఒఒ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్, ఏలూరు వైభవ్ జ్యువెలర్స్ ఎండి అమరేంద్ర గ్రంధి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవం

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్, - జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ఈనెల 17న జరుపుకోవాలని ప్రకటించింది. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని జిల్లాకేంద్రంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ నేందుకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబ డిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరవుతారు. రాష్ట్రస్థాయి వేడుకలు అక్టోబర్ 17వ తేది అనంతపురంలోని గుత్తి రోడ్డు మార్కెట్ యార్డు పక్కన ఉన్నటువంటి బల్లా కన్ వెన్షన్ హాల్‌లో ఏర్పాట్లను, పాతూరులోని పవర్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి వాల్మీకి విగ్రహం సర్కిల్‌లో జరిగే ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర సంచాలకులు, బిసి వెల్ఫేర్/మేనేజింగ్ డైరెక్టర్ డా.మల్లికార్జునతో కలిసి జిల్లా కలెక్టర్ వినోద్‌కు మార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్/మేనేజింగ్ డైరెక్టర్,జిల్లా కలెక్ట ర్‌లు అధికారులకు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. వాల్మీకి మహ ర్షి రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బిసి -ఏ అడ్మినిస్ట్రేట్ సపోర్టింగ్ యూనిట్ ఉమాదేవి, డిటిడబ్ల్యూఓ రామాంజినేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఆర్‌డిఏ పిడి ఈశ్వర య్య, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట సుబ్బయ్య, అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు, పలువురు బిసి హాస్టల్స్ వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జున

ఎమ్మెల్యే పేరుతో హల్‌చరల్ చేసిన రౌడీ షీటర్..!

- మితిమీరిన ఆగడాలతో అక్రమంగా భూమి లాక్కునేందుకు వ్యక్తిపై దాడి..!
- పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని బాధితుల ఆరోపణ..!

ఆసుపత్రిలో వైద్య పొందుతున్న బాధితుడు మల్లెల నేలకోటప్ప

దర్మవరం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అసలే రౌడీషీటర్ ఆపై మితిమీరిన ఆగడాలతో రైతులకు భూములను లాక్కునేందుకు పలుమార్లు రైతులపై దాడులకు పాల్పడడం అధికార పార్టీ నేతల పేర్లుచెప్పి బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. తాజాగా ఓ రైతు భూమిని లాక్కునేందుకు గొడవకు దిగడమే కాకుండా దాడి సైతం చేసి బాధితులను అరచేతిలో ప్రాణం పట్టుకుని ఆసుపత్రిపాలు కావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధితులు.. వివరాల్లోకి వెళితే..

చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామానికి చెందిన మల్లెల నేలకోటప్ప తండ్రి మల్లెల ఓబులేసుకు కుటుంబ సభ్యులకు గతంలో 1959 సమయంలో సాగు చేసుకుంటున్నందున అప్పట్లో ప్రభుత్వం సాగుపట్టా అందజేసిందని, అయితే ప్రస్తుతం ఇదే గ్రామానికి చెందిన మద్దిలేటి నేల కోటప్ప తండ్రి ఆంజినేయులు పోలీసు వారి రికార్డుల ప్రకారం రౌడీ షీటర్‌గా ఉన్న వ్యక్తి నకిలీ పట్టాలు సృష్టించుకుని ఆ భూమి తమకు సంబంధించిన భూమి అని గ్రామానికి చెందిన పలువురు రైతులను బెదిరించడమే కాకుండా అనేక సార్లు దాడులకు పాల్పడడం జరిగిందని ఇదే నేపథ్యంలోనే మంగళవారం గ్రామానికి చెందిన మల్లెల నేలకోటప్పపై దాడి చేయడమే కాకుండా ఉన్నఫలంగా భూమిని తనకు వదిలేయాలని లేని పక్షంలో చంపుతామంటూ బెదిరించడమే కాకుండా మారణాయుధాలతో దాడిచేసి బాధితుడి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేశారని అంతేకాకుండా బాధజతుడు తీవ్ర గాయాలపాలై అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడని బాధజతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంత జరిగినా చెన్నేకొత్తపల్లి పోలీసులు చూస్తే.. బాధితులకు అండగా నిలవాల్సిందిపోయి గొడవకు పార్టీలను అనుసంధానించి మాట్లాడడమే కాకుండా ఫిర్యాదు తీసుకోకుండా బాధజతులను తిరిగి పంపారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు బాధితులు. ఈ దాడికి పాల్పడిన మద్దిలేటి నేల కోటప్ప గతంలో జరిగిన కొత్తకోట కేశప్ప హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నాడని వ్యవసాయం చేసుకునే రైతులను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా తరచూ బెదిరింపులకు పాల్పడడమే కాకుండా దాడులు చేస్తుండడంతో గ్రామంలో ఇతని ఆగడాలకు ఎవరు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

02ATP27_02ATP27.qxd 16-10-2024 PM 10:24 Page 1

విపత్తులను అరికట్టేందుకు అధికారులు సమాయత్తం

డి.హీరేహాళ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

చిన్న హగరిని పరిశీలిస్తున్న తహాసీల్దార్ అనిల్‌కుమార్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని తహాసీల్దార్ అనిల్‌కుమార్ విపత్తుల నివారణ చర్యలు చేపట్టారు. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని కదలూరు పంచాయితీ పరిధిలోని బాదనహాళ్ గ్రామం వద్ద ఉన్న చిన్న హగరి, సోమలాపురం వద్ద ఉన్న గంగమ్మ వంక తదితర ప్రాంతాలను ఆయన సందర్శించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఓ మోస్తారు వర్షాలు కురుస్తుండడంతో ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, గ్రామాల్లో వర్షాలతో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విఆర్ఓలు, విఆర్ఏలు ఆదేశాలు జారీ చేసినట్టు తహాసీల్దార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తహాసీల్దార్ తెలిపారు. ఆయన వెంట విఆర్ఏ చిత్రయ్య తదితరులు ఉన్నారు.

మందు కోసం ఎదురుచూస్తున్న లిక్కర్ ప్రియులు

కణేకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

మద్యం కోసం ఎదురుచూస్తున్న మద్యం ప్రియులు

చంటి పిల్లాడి లాగా మందు కోసం మందుబాబులు దుకాణాల వద్ద పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. కణేకల్లు మండల కేంద్రం నందు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మద్యం విక్రయాలు లేనందువలన మద్యానికి బానిసైన మందుబాబులు మందు కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వేచి చూస్తున్నారు. మద్యం వ్యాను రావడంతో ఒక్కసారిగా వందలాది మంది మద్యం ప్రియులు మద్యం కోసం వెంపర్లాడుతూ కోటి రూపాయలు లాటరీ తగిలినట్లు వారి ముఖంలో దీపావళి వెలుగులు వెలిగాయి. ఉదయం నుండి మద్యం విక్రయాలు లేనందున మద్యంకు బానిసైన వారు చేతులు తలపై పెట్టుకొని వరల్డ్‌కప్‌లో ఓడిపోయిన ధోని క్రికెట్ టీం లాగా దిగాలిగా కూర్చున్నారు. ఏది ఏమైనా నూతన మద్యం పాలసీలలో తగ్గిన మద్యం ధరలతో త్వరగా మద్యాన్ని విక్రయించాలని మందు బాబులు కోరుతున్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఫైల్‌ఫోటో

పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీన మంగళవారం ఉదయం 9గంటలకు గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల నందు ఈ జాబ్‌మేళ నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ కంపెనీలు టాటా ఎలక్ట్రానిక్స్, కోజెంట్‌ఈ సర్వీసెస్ వారు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. ఐటిఐ, డిప్లోమా, ఇంటర్మీడియట్, డిగ్రీ ఏ బ్రాంచ్‌లోనైనా పూర్తిచేసిన సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరు రిజం, సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో రావాలని, పూర్తి వివరాలకు 9182920381నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

బొమ్మగానిపల్లి, తీటకల్లు గ్రామాలలో పల్లె పండుగ సంబరాలు

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బొమ్మగాని పల్లి, తీటకల్లు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ సంబరాల కార్యక్రమాలు నిర్వహించి సిసి రోడ్లకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూధన్, నాగభూషణ, శ్రీనివాసులు, నాగరాజునాయక్, లక్ష్మనాయక్, రామకృష్ణానాయక్, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున, టిఎ.రవి, యఫ్ఏ వినోద్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈ పంటపై సోషల్ ఆడిట్

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఈ పంట నమోదుపై రైతులకు వివరాలు తెలియజేస్తున్న వ్యవసాయ సిబ్బంది

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదుపై సోషల్ ఆడిట్, గ్రామ సభ నిర్వహించి రైతులకు ఈ పంట నమోదుపై పైస్థ్లే చేయబడింది. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వేణుగోపాల్, విఎస్ఎ నాగేంద్ర, రైతులు పాల్గొన్నారు.

ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలకు మహర్ధశ

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి

శెట్టూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి

కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలకు మహర్ధవ పట్టనున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ.. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పంచాయితీలను గాలికివదిలేసి వాటి అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్‌లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 988.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు సాగే పల్లె పండుగ పేరుతో గ్రామీణ పంచాయితీలలో ఉన్న అభివృద్ధి పనులకు ఈ నిధులతో శంకుస్థాపన చేస్తారని అన్నారు. రాష్ట్రంలో 3వేల కిలోమీటర్ల సిమెంట్‌రోడ్లు నిర్మాణం 500 కిలోమీటర్ల మేర బిటి రోడ్లు నిర్మాణం రాష్ట్రంలో ఎనిమిది లక్షల కుటుంబాలకు వందరోజుల పని, 25వేల గోకులాలు, పదివేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రించులు, నిర్మిస్తారని తెలిపారు. గ్రామ రాజ్యాంతోనే రామరాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పనిప చేస్తున్నారని తెలిపారు.

ఘనంగా మారెమ్మ జాతర ఉత్సవం

శెట్టూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మారెమ్మ జాతర ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపి తలారి రంగయ్య

మండలంలోని మాలేపల్లి గ్రామంలో మారెమ్మ జాతర ఉత్సవాలలో అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయ కర్త డా.తలారి రంగయ్య పాల్గొన్నారు. అనంతరం బోయరామాంజినేయులు, బోయ హనుమంతరాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిసన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు,మాజీ సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ ములకనూరు తిమ్మరాయుడు, లాయర్ హనుమంతరెడ్డి లాయర్ రామాంజినేయులు, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, పాల వెంకటాపురం సర్పంచు నరసింహులు, మాకొడికి, ఎంపిటిసి మల్లేష్, ఎమ్మెస్ హనుమ ంతరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, తిప్పేస్వామి, చెర్లోపల్లి ఖాసీం, శెట్టూరు రాజేష్, గొల్ల సూరి,వెంకటరాముడు, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, దాసంపల్లి నారాయణరెడ్డి, ములకనూరు మాజీ సర్పంచు చన్నమల్లప్ప, రామిరెడ్డి, చరణ్, వంశీ, వన్నూరుస్వామి తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక వర్షాల వల్ల వ్యాధుల పై అప్రమత్తంగా ఉండండి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ప్రజతకు అవగాహన కల్పిస్తున్న మలేరియా యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్

అధిక వర్షాలు మరియు వరదల వచ్చే కాలాను గుణ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, దయేరియా వంటి వ్యాధుల నుండి రక్షణ పొందడానికి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చికిత్స కంటే నివారణ ఉత్తమని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఆవులదట్ల వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని త్రాగవలెనని, కూరగాయాలు, పండ్లు మంచినీటితో కడిగినపిమ్మట ఉపయోగించాలని, ఆహార పదార్థాల పైన, త్రాగే నీటి పైన మూతలు ఉంచాలని, శుద్ధిచేసిన నీరు త్రాగుటకు వాడాలని, ఆహారంవండుటకు, వడ్డించుటకు ముందు మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రపరచాలని ఆయన తెలిపారు. అతిసార వ్యాధి లక్షణములున్న ఎడల ఇంటి వద్ద లబించే దృవ పదార్థములు తీసుకోవాలని, దగ్గరలోనని ఆరోగ్య సిబ్బంది మరియు ఆరోగ్య కేంద్రముల వద్ద తగిన సూచనలు మరియు వైద్యం పొందలెనన్నారు. పాము మరియు తేలు మొదలగునవి కుట్టినప్పుడు గాయముపైభాగమున తాడుతోకట్టి గాయమును శుభ్రపరించి ప్రతి గంటకు 10నిమిషాల పాటు తడు వదులు చేయాలని, బట్టలు వదులు చేసి గాలి తగిలేటట్టు పడుకోబెట్టి ధైర్యం చెప్పాలని, అలాగే వెంటనే 108ని సంప్రదించాలని, సూచించారు. వండిన ఆహారాన్ని నిల్వ ఉంచి మరునాడు భుజించరాదని, బయటఅంగళ్లలోని ఈగలు వాలినటు వంటి ఆహార పదార్థములు తినరాదని తెలిపారు. అదే విధంగా దోమలు పెరగకుండా ఇంటి లోపల మరియు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని, ఇంటి కిటికిలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలని, దోమ తెలరలు వాడాలని, నీరు నిలువ వుంచే తొట్టెలను ప్రతి శుక్రవారం ఖాళీ చేసి శుభ్రపరచి మరల నింపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం మారుతేశ్వరి, ఆషా కార్యకర్తలు మంరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం దాటికి కూలిన ఇళ్లు

గుత్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఇళ్లు కూలిపోయిన దృశ్యం

గుత్తి పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపాతం 12 మిల్లీ మీటర్లుగా నమోదైంది. వర్షం దాటికి చెర్లోపల్లిలోని రహమత్‌బీ అనే మహిళకు చెందిన ఇళ్లు కూలిపోయింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం సంభవించలేదు. అయితే ఆస్తినష్టం సంభవించింది. రోడ్లపై మురుగునీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి -ఎంపిపి విశాలాక్షి

గుత్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఎంపిపి మాట్లాడుతున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందు కు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపిపి విశాలాక్షి కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ విత్తనాలు అందించేందుకు వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపిసిటిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్, ఎస్ఐ సురేష్, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమం

కంబదూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామ పంచాయితీలో బుధవారం మండలపరిషత్ ఏఓ తిప్పయ్య ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా అధికారులు స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఫారంపాండ్స్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి గూడన్న,ఏపిఓ ఉస్మాన్ అలీ, ఇతర ఉపాధిహామీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జయమంగళికి జలకళ

హిందూపురం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పారుతున్న జయమంగళి నది

హిందూపురం సమీపంలోని పరిగి మండలంలో వున్న జయమంగళి నదికి ఇటీవల కురుస్తున్న వర్షాలకు జలకళ సంతరించుకుంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం జయమంగళి నది ప్రవహించింది. ఎగువ ప్రాంతమైన కర్ణాటకలో కురుస్తున్న వర్షాల వల్ల నీరు జయమంగళికి చేరుతున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో నది పొంగే అవకాశం వుందని ఇరిగేషన్ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యోగానంద్ తెలిపారు. జయమంగళి నదిని బుధవారం పెనుకొండ ఆర్డీఓ ఆనంద్, డిఎస్‌పిలు పరిశీలించారు. హిందూపురం పట్టణ వ్యాప్తంగా కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్‌పి సంబంధిత అధికారులకు సూచించారు.

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

విడపనకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో బాగంగా బుధవారం మండలంలోని వేల్పుమడుగు, మళాపురం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వేల్పుమడుగు గ్రామపంచాయతీలో 13 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి, మళాపురం గ్రామ పంచాయతీలో 6.90 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచులు తిప్పారెడ్డి, కరణం ఆశాలత భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ షకీలాబేగం, ఏఓ భాస్కర్‌బాబు, ఉపాధి హామీ ఏపిఓ సంజీవకుమార్, పంచాయతీ సెక్రటరీ అబ్దుల్‌మునాఫ్, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫక్రొద్దీన్ మృతి తీరని లోటు

-నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె

ఫక్రొద్దీన్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 16, ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు బాబుతండ్రి, టిడిపినాయకులు ఫక్రొద్దీన్ నారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం వెంగళమ్మ చెరువులోని ఆయన నివాసానికి వెళ్ళి ఫక్రొద్దీన్ మృతదేహానికి నివాళులర్పించారు. పెద్ద దిక్కు కోల్పోయి శోకసముద్రంలో ఉన్న బాబు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అప్రమత్తంగా ఉండండి -ఎస్‌పి వి.రత్న

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎస్‌పి వి.రత్న

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. వర్షాల కారణంగా పాతబడిన నివాసాల్లో ఉండే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళి ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వంకల సమీపాన ఇళ్ళలో ఉండే ప్రజలను పోలీసులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తం చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఆదేశించారు. సత్యసాయిజిల్లాలో కూడా భారీ వర్షాలు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఏవైనా చెరువులు, కాలువలు, వంకలు, కాజ్‌వేలు మొదలైన వర్షాల వలన దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. కావున పోలీసు అధికారులు, సిబ ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందస్తుగా సమాచారం సేకరించి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌పి ఆదేశించారు.

జిల్లాలో సాగునీటి, త్రాగునీటిపై పాలకులు నిర్లక్ష్యం వీడాలి

- సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, పనులను ప్రారంభించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

బస్సు యాత్రలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్

పట్టణంలో స్థానిక టి సర్కిల్ వద్ద భారతకమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో సాగునీటి, త్రాగునీటి కై చేపట్టిన బస్సు యాత్ర రెండవరోజు కళ్యాణదుర్గంకు చేరుకుంది. సీపీఎం జిల్లా కమిటి సభ్యులు అచ్యుత్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఆయకట్టు రైతులకు సకాలంలో నీరు ఇచ్చి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులే ప్రభుత్వానికి సహాయం చేస్తారన్నారు. తుంగభద్ర జలాశయం నుండి ప్రతి సంవత్సరం 50 నుండి 80టిఎంసిల వరకు నీరు వృథాగా సముద్రంలోకి వెలుతుందన్నారు. ఆ నీటికి సక్రమంగా వాడుకుంటే జిల్లాలోని అన్ని చెరువులకు నీరందించవచ్చని తెలిపారు. ఉంతకల్లు రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని, ఎగువ కాలువ క్రింద పంటలకు సాగునీరు, స్థానికులకు త్రాగునీరు అందించాలన్నారు. అలాగే జీడిపల్లి నుండి బిటిపి ప్రాజెక్టు మొదలు పెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, 1961లో గుమ్మఘట్ట మండలంలో వేదావతి నది మీద నిర్మించిన భైరవాణితిప్ప ప్రాజెక్టుకు 4.90టిఎంసిల కేటాయింపులు ఉన్నాయన్నారు. అయితే ప్రాజెక్టుకు నీళ్లు రానికారణంగా ప్రజలంతా వసలు వెళ్లాల్సి వచ్చిందన్నారు. 2018లో టిడిపి ప్రభుత్వం జీడిపల్లి నుండి రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల పథకంద్వారా మళ్లించడానికి రూ.450కోట్లుమంజూరు చేసిందని, అందుకు అవసరమైన భూసేకరణ కూడా జరిగిందని, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించి వెంటనే ఆ పథకాన్ని పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉన్నారని ఆయన ఇక్కడికి ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కృష్ణమూర్తి, అచ్యుత్ ప్రసాద్, నాగమణి, చంద్రశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి రంగనాథ్, పట్టణ కార్యదర్శి రఘు, ప్రజా నాట్యమండలి కళాకారులు శ్రీనివాసులు, పుల్లయ్య, హమాలి యూనియన్ నాయకులు రామచంద్ర, రాజు, ఈశ్వర్, భగత్ సింగ్, ఆటో యూనియన్ నాయకులు సిద్దప్ప, అశోక్, రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, అరవింద్, గణష్, సిఐటియూ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదంపై ఎమ్మెల్యే పల్లె సింధూర సీరియస్

పుట్టపర్తి(కలెక్టరేట్), అక్టోబర్ 16, ప్రభాతవార్త

డేంజర్ బోర్డు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అధికారులు దృశ్యం

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని బిఎన్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఒకవ్యక్తి బుధవారం కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అయితే స్థానికులు అప్రమత్తం కావడంతో అదృష్టవశాత్తు ప్రాణాపాయం నుండి తప్పించుకోగలిగాడు. ఫైబర్ నెట్‌లో పని చేసే ఓ యువకుడు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రక్కన ఉన్న కరెంటు స్థంభం వద్ద ఆపిన తన బైక్ తియ్యడానికి వెళ్ళగా కరెంట్ షాక్ తగిలింది. స్థంభానికి చుట్టి వదిలివేసిన కరెంటు తీగల నుండి విద్యుత్ సరఫరా కావడంతో ఆ యువకుడు షాక్‌కు గురయ్యాడు. అది గమనించిన స్థానికులు వెంటనే అతడిని కర్రతో కొట్టి ప్రాణాపాయం నుండి రక్షించారు. ఈ విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధితుడితో ఫోన్ కాల్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ అధికారులను ఫోన్‌లో మందలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు ప్రమాదం జరిగి ప్రాంతాన్ని పరిశీలించి డేంజర్ బోర్డు ఏర్పాటు చేశారు.

వాల్మీకి జయంతి ఉత్సవాలకు తరలిరండి

కొత్తచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కొత్తచెరువులో గురువారం ఉదయం 09:00 గంటలకు నిర్వహించనున్న వాల్మీకి జయంతివేడుకలకు తరలిరావాలని ఆ సంఘంనాయకులు పిలుపునిచ్చారు. బుక్కపట్నం రహదారిలోని వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, పలువురు వాల్మీకి నాయకులు, తెదేపా నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. మండలంలోని వాల్మీకి సోదరులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డ్రైనేజీ సమస్య తీర్చే నాథుడే లేడా...!

- కుంటను తలపిస్తున్న దర్గా వీధి - ఒక వైపు పల్లె పండుగ మరో వైపు నిర్లక్ష్యపు నీడ...!

దర్గా వీధిలో మడుగును తలపించేలా మురుగునీరు పేరుకుపోయిన దృశ్యం

కొత్తచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో పలు చోట్ల డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా మారి కొన్ని వీధులు కుంటలను తలపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్తచెరువు గ్రామ నడిబొడ్డున ఉన్న దర్గా వీధిలో మస్జిద్ ఎ కౌనేయిన్, సహకార రైతు పరపరతి సంఘం కార్యాలయంకు వెళ్ళాలంటే డ్రైనేజీ నీటిలో కాలుతడపందే వెళ్ళలేని దుస్థితి నెలకొని ఉంది. దర్గా వీధులోని రహదారుల నీళ్ళన్ని ఎటువంటి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మస్జిద్ ప్రాంగణంలోకి వెళుతుండడం పట్ల ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు మార్లు అధికారులు డ్రైనేజీ కాలువలు త్రవ్వించాలని ప్రయత్నించినప్పటికీ కొంత మంది స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా అక్కడ డ్రైనేజీ కాలువ త్రవ్వరాదని భీష్మించుకొని కూర్చోవడంతో మురుగునీరు, వర్షపునీరు వెళ్ళే దారి లేక రహదారి మొత్తం మడుగును తలపిస్తున్నది. గతంలో పాలకులు ఎటువంటి డ్రైనేజీ వ్యవస్థ లేకుండానే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా, ఆ వీధులలో గృహాల వారు మొత్తం డ్రైనేజీ నీటిని వీధులలోకే వదులు తుండడంతో ఆ నీరు అక్కడే ఉన్న బయలు ప్రాంతంలోకి చేరి మురిగినీటిమడుగును తలిపిస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపునీరు సైతం ఇందుకు తోడు కావడంతో పెద్ద ఎత్తు నీరు నిలువ ఉండి దోమల ఆవాస కేంద్రంగా మారి చుట్టు ప్రక్కల వాళ్ళకు విషజ్వరాలు సోకే పెను ప్రమాదం పొంచి ఉంది.

ప్రస్తుతం పల్లె పండుగ పేరుతో ప్రభుత్వ గ్రామాలను స్వచ్ఛతకు మారుపేరుగా చేయాలని సంకల్పించినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఇలాంటి సమస్యాత్మక ప్రాంతాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళకుండా ప్రభుత్వ కార

తాడిపత్రి అభివృద్ధిలో భాగస్వాములు కండి

- ఆర్ఎంపి డాక్టర్ల సమావేశంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వాటర్‌ప్లాంట్ యజమానులు, ఆర్ఎంపి డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, యాజమాన్యంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి పట్టణం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తాడిపత్రి పరిశుభ్రంగా వుంచడంలో అందరూ శ్రద్ధ వహించాలన్నారు. ఈ విషయాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్ఎంపి డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, వాటర్‌ప్లాంట్ యజమానులు పాల్గొన్నారు.

గజవాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచింతల వేంకటరమణస్వామి గవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మురళిస్వామి శ్రీదేవి, భూదేవి సమేత చింతలరాయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంపై పురవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

వర్షాలకు కూలిన ఇంటి పైకప్పు

- బాధితులకు అండగా ఎమ్మెల్యే

పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నిత్యావసరసరుకులు అందచేస్తున్న దృశ్యం

తీవ్ర తుఫాన్ కారణంగా గత రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన గోగుల హనుమంతు ఇంటి పైకప్పు బుధవారం పూర్తిగా కూలిపోయింది. ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బాధితులకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రభుత్వం నుండి సాయం అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వసుంధర క్షేత్రస్థాయిలో పరిశీలించి నిత్యావసరసరుకులు అందచేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతామని భరోసా కల్పించారు.

నూతన ఎంపిడిఓను సన్మానించిన సర్పంచు

ఎంపిడిఓ వీర్రాజును సన్మానిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన వీర్రాజు, ఇఒఆర్‌డి శశికళను బుధవారం సర్పంచు అనురాధ శ్రీరాములు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మేస్త్రీలు శ్రావణ్‌దాస్, బిల్‌కలెక్టర్ నారాయణస్వామి, విజయ్, తదితరులు వున్నారు.

కోనఉప్పలపాడులో పల్లె పండుగ కార్యక్రమం

పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలో బుధవారం పంచాయతీ సర్పంచు రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇందులో వుంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ వీర్రాజు, ఇఒఆర్‌డి శశికళ, ఎఇ యల్లమనాయుడు, కార్యదర్శి ప్రమీల, ఏపిఓ రమేష్, క్షేత్ర సహాయకుడు గాంధీ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ట్రాన్స్‌కో ఏఇ విజయుడు

పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఇ విజయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన విద్యుత్ స్తంభాలను, స్టార్టర్లు, మోటర్లను, విద్యుత్‌లైన్‌కు తగులుతున్న చెట్లను, ఇంటిలో వున్న స్విచ్‌బోర్డులను, కరెంట్‌కు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోరాదన్నారు. చిన్నపిల్లలు కరెంట్ వస్తువులు ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్‌లైన్ కింద సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదన్నారు. ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైరు డ్యామేజ్ అయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు.

ఇసుక రీచ్‌ను రద్దు చేయండి

- జెసిని కోరిన రైతులు

యల్లనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

జెసితో మాట్లాడుతున్న రైతులు

మండలంలోని చిలమకూరు చిత్రావతి నది వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టరాదని చిలమకూరు గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు బుధవారం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మకు తెలిపారు. రీచ్ మంజూరైన ప్రాంతానికి మంగళవారం అధికారులు రాగా గ్రామస్తులు ఇసుక తవ్వకాలు వద్దంటూ అడ్డుకున్నారు. దీంతో బుధవారం జాయింట్ కలెక్టర్ గ్రామానికి చేరుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఇక్కడ ఇసుక రీచ్ వద్దని మరోచోట ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గతంలో చిత్రావతి నది ఉధృతంగా ప్రవహించి గ్రామంలోకి నీరు వచ్చిందని భారీ మొత్తంలో ఆస్తి నష్టం సంభవించిందన్నారు. భవిష్యత్తులో మరోమారు వరదలు వస్తే తమ పరిస్థితి ఏమిటన్నారు. ఇసుక తవ్వకాలు నిర్వహించాలంటే నష్టపరిహారాన్ని చెల్లించి తవ్వకాలు జరుపుకోవాలని ఆయనకు తెలియచేశారు. ప్రజల నుండి సమస్యలు విన్న జెసి మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని గ్రామస్తులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ శేషారెడ్డి, మైన్స్ అధికారులు, ఆర్ఐ చిన్ననారాయణమ్మ, విఆర్ఒలు సరళ, శంకర్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

భూమి పూజ చేస్తున్న బిజెపి నాయకులు

నంబులపూలకుంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను గ్రామపంచాయితీ గ్రామ సర్పంచు ఎద్దుల విష్ణుమూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) జిల్లా కన్వీనర్ జయరాములు మాట్లాడుతూ.. దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ చొరవతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధికి రాష్ట్రంలోనే గ్రామాల్లో అత్యవసర సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 19వ ఆర్థిక సంఘం సిఫార్సులు మేరకే మొదటి విడతగా తొమ్మిది జిల్లా పంచాయితీలు, 615 బ్లాక్‌పంచాయితీలు, 12,853 గ్రామ పంచాయితీలకు 395,5091 కోట్ల షరతులు లేని గ్రాంట్లు, 59,32,639 కోట్ల షరతులతో కూడిన గ్రాంట్లు మొత్తం కలిపి 9,88,773 కోట్లను విడుదల చేసిన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా వీరు మాట్లాడుతూ.. ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పల్లె పండుగ కార్యక్రమంతో ప్రతి పంచాయితీని అభివృద్ధి చేసే దిశగా కదిరి ఎన్డీయే కూటమి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్న ఆదేశాల మేరకు నేడు నంబులపూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయితీకి సంబంధించి దాదాపు 20 లక్షల రూపాయలు నిధులు వచ్చిన సందర్భంగా పంచాయితీలో ఉన్నటువంటి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గూటిబైలు, ముక్కం వాండ్లపల్లి, గ్రామాల నుంచి అటవీ ప్రాంతానికి గొర్రెలను, మేకలను తోలుకు వెళ్లడానికి సరైన దారి లేక సిబ్బంది పడుతున్నటువంటి గొర్రెల కాపరుల విన్నపం మేరకు అటవీ ప్రాంతానికి వెళ్లే మార్గాన్ని చూపించాలని, అలాగే మన దిగువ గూటిబైలు గ్రామానికి స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎంపిడిఓ అంజనప్పకి గ్రామస్తుల సమక్షంలో వివరించడం జరిగింది. ముక్కంవాండ్లపల్లి, తిరుమల దేవరపల్లి గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం స్థానిక స్థానిక కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. పల్లె పండుగ గ్రామస్తుల సమావేశంలో ఏపిఓ చంద్రశేఖర్, ఎన్డీఏ కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, మాజీ ఎంపిపి శ్రీనివాసులు, డీలర్‌నారాయణ స్వామి, గంగప్ప నాయుడు, కదిరప్ప నాయుడు భాస్కర్, దేవేంద్ర, లేపాక్షి, వీరభద్ర, రెడ్డప్ప, రమణ, గ్రామ పంచాయితీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సజ్జలదిన్నెలో పల్లె పండుగ

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

తాడిపత్రి రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో బుధవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సజ్జలదిన్నెలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఫజీల్, పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ ఇంజనీర్, సజ్జలదిన్నె తెలుగుదేశం పార్టీ నాయకులు ఒ.కేశవరెడ్డి, గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జ్వరంతో బాధపడుతూ మహిళ మృతి

మృతి చెందిన సంగీత

పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలోని పవిత్ర హోటల్‌లో పని చేస్తున్న కర్ణాటకకు చెందిన సంగీత (21) అనే మహిళ గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సంగీత జ్వరంతో బాధపడుతూ తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. సంగీతకు భర్త నాగరాజు, మూడు సంవత్సరాల కుమార్తె వున్నారు. సంగీత తమ్ముడు సునీల్ తన అక్క మరణంపై అనుమానం వున్నట్లు ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గతంలో కారు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన సంయుక్త కలెక్టర్

కారు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్

తలుపుల,అక్టోబర్16,ప్రభాతవార్త

2021లో కురిసిన భారీ వర్షానికి కదిరి పులివెందులు రహదారిలో రోడ్డు తెగిపోయి నీటి ప్రవాహంలో కారులో మనుషులు కొట్టుకోయి మరణించిన ప్రాంతాన్ని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పుడు పడుతున్న భారీ వర్షాలకు ఎక్కడ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రతలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు చర్యలుగా ప్రజలకు తగు జాగ్రతలు పాటించే విదంగా సూచనలివ్వాలన్నారు. సంయుక్త కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ రెడ్డిశేఖర, ఆర్,ఐ శ్రీనివాసులు ఉన్నారు.

చెరువుకట్టను పరిశీలించిన ఆర్డీఓ

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

అమడగూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని పేరవాండ్లపల్లి గ్రామ సమీపంలోని చెరువుకట్టను బుధవారం ఆర్డీఓ వెంకటసన్యాసిశర్మ పరిశీలించారు. ప్రస్తుతం తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామస్తులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల ప్రకారం ప్రజల సమస్యలు వుంటే తహశీల్దార్ కార్యాలయంలో ఫోన్ కనెక్ట్‌తో ఎప్పటికప్పుడు సమాచారం తెలపాలని ఆందుకు మండల వ్యాప్తంగా ఇద్దరు విఆర్ఒలు స్థానికంగా డ్యూటీ 24 గంటలు విధులు నిర్వహించాలని, ప్రతి సమస్యపై అధికారులకు తెలియచేయాలని ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపిడిఓ మునియప్ప, డిప్యూటి తహశీల్దార్ వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, పవన్, దత్తుస్వామి, నాగప్ప, పవన్‌కుమార్, లక్ష్మీనరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

కారు - లారీ ఢీ

- ఒకరికి తీవ్రగాయాలు

యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రమాదంలో ధ్వంసమైన కారు

మండలంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో బుధవారం కారు - లారీ ఢీ కొన్న సంఘటనలో ఒకరికి తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం మేరకు గుత్తివైపు కారు వెళుతూ ఓవర్‌టేక్ చేయబోగా ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొన్నట్లు తెలిపారు. కాగా శ్రీధర్ అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా అతన్ని వైద్యం కోసం తాడిపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలైనట్లు తెలిపారు.

పల్లెలను అభివృద్ధి బాటలో నిలపడమే ప్రభుత్వ ధ్యేయం

-పల్లె పండుగ వారోత్సవాల్లో ఎంపిడిఓ రామానాయక్

సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపిడిఓ రామానాయక్

తలుపుల,అక్టోబర్16,ప్రభాతవార్త

పల్లెలను అభివృద్ధి బాటలో నిలపడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడిఓ రామానాయక్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి పెద్దపీట వేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ వారోత్సవాల్లో బాగంగా బుదవారం మండలపరిదిలోని వేపమానిపేట, పెద్దన్నవారిపల్లి, గుండువారిపల్లి పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించిన అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని పలు అభొవృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, పశుశాలలు, కుంటలు, ఇంకుడు గుంతలు తదితర పనులకు సత్వరమే పనులు మొదలు పెట్టాలని నిర్ణయించారు. మునుపెన్నడు జరగని విదంగా పంచాయితీలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం గర్వించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ హారూన్‌రషీద్, సర్పంచులు, ఉపాధిహామి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏఓ

నంబులపూలకుంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ

మండలంలోని పి.కొత్తపల్లి, ఎన్‌పికుంట ధనియాని చెరువు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ....గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ పంట కోత కోయని వేరుశనగ పొలాల్లో కాయల్లో మొలక రావడం గమనించారు. ఇదే తుఫాను ప్రభావం మరో రెండు రోజులు కొనసాగితే పంట చేతికందని రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇదే మండలంలో కొంత మందిరైతులు పంట పీకి నూర్పిడి కోసం ఎదురు చూస్తున్న రైతులు కూడా ఈ తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. మండలంలో దాదాపు ఆరు వేల ఎకరాలు వేరుశనగసాగులో ఉంటే ఇది వరకే 4వేల ఎకరాలు పంట కోత రైతులకు అందినదని, మిగిలిన 2వేల ఎకరాల్లో పంట నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇప్పటి వరకు వరి, కంది, ఉలవ సాగు చేస్తున్న పొలాలకు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయే ప్రమాదం ఏమీ లేదని తెలిపారు. ఉద్యాన పంటలకు సంబంధించి టమోటా, తీగజాతి కూరగాయలు మొదలగునవి మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు కొనసాగితే బ్యాక్టీరియా, వైరస్ కుళ్లు ఆశించి పంట తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు.

పల్లె పండుగతోనే గ్రామాల అభివృద్ధి

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా

నల్లచెరువు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయితీ చెవిటి వారి పల్లి నందు పల్లె పండుగ వారోత్సవాలను ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, చంద్రశేఖర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు ప్రారంబించారు. ఇందులో భాగంగా చెవిటి వారి పల్లి వాటర్ ప్లాంట్ నుండి చంద్రారెడ్డి ఇంటి వరకు సిసిరోడ్డు నిర్మాణంకు భూమిపూజ నిర్వహించారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం ఎంజీ ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల కొంద అంచనా మొత్తం రూ.5లక్షలు వ్యయంతో ఈ పనులను గ్రామంలో చేపడుతున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేఖ, బాలునాయక్, టిఏ గంగాద్రి, జహీర్, హిమకర్, ఎఫ్ఏ జ్ఞానేశ్వర్, గంగరాజు నాయక్ మరియు గ్రామ సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతిని జయప్రదం చేయండి

- కదిరి నియోజకవర్గ వాల్మీకి అధ్యక్షులు చలపతి

నల్లచెరువు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జయప్రదం చేయాలని కదిరి నియోజకవర్గం అధ్యక్షులు చలపతి, నాసు నరసింహులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వాల్మీకి జయంతి వేడుకను జరుపుకోవాలని ఆయనను స్మరించుకుంటూ ఆయన చేసిన త్యాగాలను, మన హిందూ సాంప్రదాయంలోని రామయణాన్ని రచించిన మహనీయులు బోయ కులానికి వన్నే తెచ్చిన వాల్మీకి మహర్షి అని ఈ సందర్భంగా జయంతి వేడుకలను జరుపుకోవాలని వాల్మీకి కుల సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

చెరువును తలపిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రోడ్డు

నల్లచెరువు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తుఫాను కారణంగా నల్లచెరువు మండలంలోని రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రోజువారికు వచ్చిపోయే ఖాతాదారులు, ఆ కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు చెరువులా తలపించడంతో కాలనీలో ఉన్న చిన్న పిల్లలతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని ఆ కాలనీ వాసులు తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డు రమ్మమతులు చేయాలని కాలనీకి సిసి రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చేయాలని కాలనీ వాసులు కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

మండలంలోని ఆలూరు క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి ఇసుక తరలిస్తున్న పెద్దపప్పూరు మండలానికి చెందిన సంగటి దేవేంద్రరెడ్డి, కొలిమిగుండ్ల మండలానికి చెందిన కుల్లే పవన్‌కుమార్‌లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

CHANGE OF NAME

I, Mangilal Bharath Kumar(Old Name) S/o Shivaraj Mangilal, Flat No 205 Ambica Appartment, Second Floor, Panduranga Nagar Hindupur, V D Road Cross Sri Sathya Sai Hindupur, Andhra Pradesh;515201, Changing my Name from Mangilal Bharath Kumar (Old Name) to **Mangilal Bharath Kumar jain** (New Name). Hence forth I am being called as **Mangilal Bharath Kumar jain** for all purposes.

CHANGE OF NAME

I, SHAIK SHARIFFUDDIN, (old name) S/o. SHAIK MAHAMMAD HUSSAIN, D.No. 18-948, Neeruganti Street, Anantapur Town, Anantapur Dist. A.P. State - 515 001, have changed my name to **SHAIK SHARIFUDDIN** for all future purposes.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING

E-Tenders are invited **"FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF JUTE SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS.** The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **06.11.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 2(01)/Jute/Kh-24/NSC:
HYD/24-25 (A BRITTO)
DATED: 16.10.2024 REGIONAL MANAGER

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING

E-Tenders are invited **"FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS.** The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **06.11.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 2(01)/G. Nut/Kh-24/NSC:
HYD/24-25 (A BRITTO)
DATED: 16.10.2024 REGIONAL MANAGER

04ATP16_04ATP16.qxd 16-10-2024 PM 10:41 Page 1

హంద్రీనీవా కెనాల్‌రెండింతలు చేసి పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

- నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వినతిపత్రం అందజేసిన సిపిఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ

అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

.తుంగభద్ర హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులు పూర్తి చేసేందుకు హంద్రీనీవా కెనాల్ రెండింతలు చేసి, పూర్తిస్థాయిలో నీరందించేందుకు తగు చర్యలు చేపట్టాలని బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి అమరావతిలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాంలో సమృద్ధిగా నీళ్లున్నాయి. తుంగభద్ర డ్యాం ద్వారా అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరువు ప్రాంతాలకు నీరు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు 32 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉండగా, 13 టీఎంసీలు మాత్రమే విడుదలయ్యాయి అని పేర్కొన్నాయి. తుంగభద్ర బోర్లు అధికా రులు మరిన్ని నీళ్లు విడుదలకు సిద్ధంగా ఉన్నప్పటికీ, తుంగభద్ర హై లెవల్‌కె నాల్ లైనింగ్ పనులు పూర్తి కాకపోవడంతో నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులు ఖాళీగా ఉన్నా యన్నారు. 4 వేల క్యూసెక్కుల నీటిని హెచ్ఎల్‌సి ద్వారా సరఫరా చేసేం దుకు అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాలువ లైనింగ్ పూర్తికాన ందువల్ల 1800 క్యూసెక్కుల మాత్రమే సరఫరా జరిగిందన్నారు. గత అనేక దశాబ్దాలుగా ఈ సమస్యపరిష్కారం కోసం ప్రభుత్వాలు దృష్టి సాధించలేదన్నారు. బడ్జెట్‌లో పూర్తిస్థాయి నిధులు కేటాయించి కాలువ లైనింగ్ పనులు పూర్తి చేసి, పూర్తిస్థాయిలో నీటి విడుదల చేసేందుకు తగు చర్యలు చేపట్ట వలసిందిగా కోరారు. శ్రీశైలం డ్యాం నిండు కుండలా ఉందని అయినప్పటికీ కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో ని కరువుప్రాంతాలకు హంద్రీ నీవా కెనాల్ ద్వారా పూర్తిస్థాయిలో నీళ్లు అందిం చలేక పోతున్నారన్నారు. గతంలో వైసీపీ, టిడిపిలు రెండూ హంద్రీనీవా కెనాల్ సామర్థ్యాన్ని రెండింతలు చేస్తామని ఎన్నికల్లో హామీలిచ్చి, నెరవేర్చలేదన్నారు. ఈ బడ్జెట్‌లోనైనా తగు నిధులు కేటాయించి, హంద్రీనీవా కెనాల్‌ను రెండింతలు చేసి రాష్ట్రస్థాయిలో నీరు విడుదల చేసేందుకు తక్షణచర్యలు చేపట్ట వలసిందిగా కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వర్షాలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు

- నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు నగరంలో సీజనల్ వ్యాధులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని నగర మేయర్ మహమ్మద్‌వసీం పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మరో రెండు రోజులు వర్షాలు కురిసే ఆవకాశం వుండడంతో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వచ్చే ప్రమాదం వున్నందున శుభ్రత కార్యక్రమాలతో పాటు ఫాగింగ్ పెంచాలని నగరపాలక పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని మారుతినగర్‌లో డెంగీ కేసు నమోదు కావడంతో వెంటనే అడిషనల్ కమీషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్ ఒ విష్ణుమూర్తిలను మారుతినగర్‌కు పంపి అక్కడ ఫాగింగ్ చర్యలు, శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. ప్రజలు కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా వుండాలని పాత వస్తువులు నిల్వ వుంచుకోకుండా పాత టైర్లు, టెంకాయ చిప్పలు లేకుండా చూసుకోవాలన్నారు. వర్షం నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా కాలువల్లో వ్యర్థాలు తొలగించాలని ఆయన సూచించారు. వంకల వద్ద ప్రత్యేకంగా జెబిలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలన్నారు. నగరంలో ఏ ఒక్క ప్రాంతంలోను వర్షం నీరు ఇళ్లలోకి వచ్చాయన్న ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుండాలని అన్ని శాఖలు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఏ చిన్న సమస్య వచ్చినా పరిష్కరించాలన్నారు. సచివాలయం సిబ్బంది మీ పరిధిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో వుండాలని ఆయన ఆదేశించారు. మేయర్ వెంట కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, ఎంహెచ్ఒ విష్ణుమూర్తి, డిఇలు చంద్రశే ఖర్, ద్రాక్షాయణి, వైసిపి నాయకులు రవీం ద్రారెడ్డి, రామచంద్ర, కాకర్ల శీనా, తదితరులు వున్నారు.

పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

సుస్థిర భవిష్యత్తు కోసం కలిసి పని చేద్దాం

- పర్యవరణ స్థిరత్వాన్ని ప్రోత్సహిద్దాం - జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రపంచీకరణ కాలంలో టెక్నాలజీలో కీలక పాత్రను హైలెట్ చేస్తూ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ కోసం కృషి చేస్తూ సుస్థిర భవిష్యత్తు కోసం కలిసి పని చేద్దామని జెఎన్‌టియుఏ విసి సుదర్శనరావు పిలుపునిచ్చారు. జేఎన్‌టియుఏలో ఆకుపచ్చ పర్ య్వరణం కోసం పొర ప్రక్రియలు, స్వచ్ఛత స్థితి, సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలు అన్న అంశంపై మూడు రోజులపాటు నిర్వహించే సెమినార్‌ను బుధవారం ప్రారంభించారు. జెఎన్‌టియుఏ విసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల, కెమికల్‌లింజినీరింగ్ విభాగంలో నిర్వహజంచిన ఈ కార్యక్రమంలో విసి సుదర్శనరావు మాటాడుతూ.. ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబులిటీ ముఖ్యమైందన్నారు. మనం చేసే ప్రతిపనిలోనూ,పర్యవరణంలోనూ మార్పులు వస్తుంటాయని, మార్పులు రాకుండా ఉండాలంటే నెంబరింగ్ టెక్నాలజీ ఉందని ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. గ్రీన్‌ఎన్విరాన్‌మెంట్ కోసం మెంబ్రె న్‌ప్రాసెస్ కరెంట్‌స్టేటస్ చాలెంజస్, ఫ్యూచర్స్ ప్రాస్‌పెక్ట్స్ అనే అంశంపై జెఎన్‌టియుఏలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పర్యవరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో జ్ఞానాన్ని పంచుకో వడానికి సవాళ్లను చర్చించడానికి వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి ఈ వేదిక ఎంతో దోహద పడు తుంద న్నారు. విద్యార్థులు ఈ దస్సు లను ఉపయోగించు కోవాలని ఆయన సూచిం చారు. కార్యక్ర మంలో ఆచా ర్య సిఎన్.మూర్తి, డా.శ్రీధర్, రిజిస్ట్రార్ కృష్ణ య్య, ప్రొఫె సర్ సత్యనారాయణ, ప్రిన్సి పాల్ చెన్నారెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డా.హేమ చంద్రారెడ్డి, సుధాకర్‌బాబుతోపాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

జోరువానలో ఉత్సాహంగా 'పల్లె పండుగ'

కొత్తచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని కొడపగానిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం పల్లె పండుగ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని, రూ.24.5 లక్షల సిసి రోడ్డు నిర్మాణపనులకు అధికారులు నాయకులతో కలసి భూమిపూజచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచ్ అలివేలమ్మ, ఎంపిటిసి వరలక్ష్మి, స్టోర్ డీలర్ మేకల శివ, ఈడిగ రాజు, నవీన్ గ్రామ సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

జె.సిని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని స్థానిక జె.సి నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భం గా పుట్లూరు, యల్లనూరు మండలాల సమస్యలపై జె.సి ప్రభాకర్‌రెడ్డితో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చర్చించినట్లు తెలిసింది.

జె.సి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎమ్మెల్యే దగ్గుపాటి బేటి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురంలోని పరిటాల పరిటాల నివాసానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లారు. ఎమ్మెల్యే సునీతతో సుమారు అరగంట పాటు పలు అంశాల గురించి చర్చించుకు న్నా రు. అనంతపురం నగరం- అనంతపురం రూరల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడ చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఇరువురు నేతలు చర్చించారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి స్వగ్రామం అయి న, రాప్తాడు మండలం బండమీదపల్లి జరిగే కార్యక్రమాల గురించి కూడా ఇద్దరు నేతల మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఈ బేటి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రాప్తాడు, అనంతపురం నియోజక వర్గాలు కలిసి ఉన్నాయని, ఈ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వాటి గురించి చర్చించుకున్నట్లు వివరించారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతతో మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గుంతకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్‌యార్డులో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య వంద కిలోల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎన్.భవాని, కమీషరన్ నయీమ్‌అహమ్మద్, ఇతర అధికారులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అభిమానులు పేదలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు మున్సిపల్ కార్యాలయం ముందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు కసాపురం నెట్టికంటి ఆంజనే యస్వామి దేవాలయంలో కుటుంబసమేతంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీని వాసులు, గుమ్మనూరు నారాయణ, టిడిపి నాయకులు బండారు ఆనంద్, న్యాయవాది ప్రతాప్‌నాయుడు, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, కృష్ణారెడ్డి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

డిఎల్‌డిఒ కార్యాలయం, అన్న క్యాంటీన్ ప్రారంభం

గుంతకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను బుధవారం ఎమ్మె ల్యే గుమ్మనూరు జయ రాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

డిఎల్‌డిఒ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కంట్రోల్ రూంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 16, ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ బుధవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా అల్పపీడన పరిస్థితుల సమాచారాన్ని తెలుసుకునే ందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టి.వి.ల ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతా ధికారులకు సమాచారం అందించాలని కంట్రోల్ రూమ్ ఉద్యోగులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి సైక్లోన్ అప్‌డేట్ వస్తున్నాయని, గురువారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. 20 మిల్లిమీటర్ల నుండి 80 మిల్లీమీటర్ల వరకు వర్షం కురవ వచ్చని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో విధులలో అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

కంట్రోల్ రూమ్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పి.యాలేరులో పాలం పిలుస్తోంది కార్యక్రమం

ఆత్మకూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మ హాజరైన్నారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారులు ముందుగా రైతులతో గ్రామసభ నిర్వహించి ఖరీఫ్‌లో సాగుచేసిన పంట జాబితా వివరాలును రైతులను అడిగి తెలుసుకు న్నారు. పంట నమూన జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నట్లుయితే రెండు రోజుల్లో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపి సరిచేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇప్పుడు జిల్లాలో భారీ వర్షాల సమయంలో వేరుశనగ పంట కోత దశలో ఉందని,ఈ సమయంలో పంట కోతను వర్షాలు తగ్గేంత వరకు వాయిదా వేయాలిని రైతులను కోరారు. పంట కోత జరిగి ఉంటే వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టాతో ఎత్తైనా ప్రదేశంలో కప్పి ఉంచా లని,పచ్చి కట్టేను నూర్పిడి చేసే యంత్రాల ద్వారా పంట నుర్పిడి చేయాలన్నారు.పంటల అధిక దిగు బడిలు రావడానికి తీసు కోవ లసిన జాగ్రతలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుచరిత,ఎఈఓ సుజిత,గ్రామ రైతులు,టిడిపి నాయకులు నారాయణరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, జయశీల, తదితరులు పాల్గొన్నారు.

పి.యాలేరులో రైతులకు సూచనలు ఇస్తూన్న వ్యవసాయాధికారులు

శింగనమలకు బ్రిడ్జిని నిర్మించండి - గ్రామస్తుల డిమాండ్

శింగనమల, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మరువకొమ్మ క్రాస్ వద్ద మండల కేంద్రానికి రావడానికి బ్రిడ్జి నిర్మించాలని బుధవారం శింగనమల గ్రామస్తులు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో శింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐలు హుటాహుటిన నిరసన కార్యక్రమం వద్దకు చేరుకుని వెంటనే ట్రా ఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం గ్రామ స్తులు కచ్చితంగా మాకు హామీ ఇవ్వాలని కోరడంతో సిఐ రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచిం చారు. అనంతరం గ్రామస్తులందరూ తహశీల్దారు కార్యాల యంలో తహశీల్దారు సాకే బ్రహ్మయ్యను కలిసి రోడ్డు సమస్యను వివరించారు. ఈసందర్భంగా తహశృల్దారు మాట్లాడుతూ.. శింగనమలకు రోడ్డు ఏర్పాటుకు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందని, బ్రిడ్జి నిర్మాణంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సం ఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యా దవ్, ఓబిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌చరణ్ యాదవ్, శింగనమల మత్స సంఘం అధ్యక్షులు వెంకట నారాయణ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

బ్రిడ్జి సమస్యపై తహశీల్దారుతో చర్చిస్తున్న గ్రామస్తులు

జోరువానలోనూ పల్లె పండుగ కార్యక్రమం

- డ్రైనేజీ కాలువలకు సిసి రోడ్లకు భూమిపూజ - సర్పంచులు, ఎంపిటిసిలు తేదేపానాయకులు అధికారులు హాజరు

కూడేరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని కరుట్లపల్లి, పి.నారాయణపురం, చోళసముద్రం గ్రామ పంచాయితీలోని గ్రామాలకు సంబంధించి బుధవారం రోజున పల్లె పండుగ కార్యక్రమాన్ని జోరు వానలోనూ ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి హామీ పథకం ద్వారా కరుట్లపల్లి గ్రామంలో సిసి రోడ్లకు 9.27 లక్షలు, డ్రైనేజీకి 5 లక్షలు, పి.నారాయణపురంలో సిసి రోడ్లకు 19.27 లక్షల రూపా యలు,చోళసముద్రం గ్రామంలో పంచాయితీలో నిర్మించే సిమెంట్‌రోడ్ల పనులకు 16.67 లక్షల రూపాయలతో ఆయా గ్రామాల్లో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ కుళ్లా యి స్వామి, పిఆర్‌ఏఈ రమణయ్య, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ దివ్య, ఏపిఓ తులసి ప్రసాద్, ప్రభుత్వ అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, చోళసముద్రం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు బోయ మురళీ, సర్పంచు వడ్డేరాజు, పి.నారాయణ పురంలో ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నగేష్, సిపి ఐ నియోజకవర్గ నాయకులు నగేష్, ఉపాధ్యక్షులు సాయికుమార్, కరుట్లపల్లి టిడిపి నాయకులు బోయ పాటి శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, నాగముని, మాజీ సర్పంచు రామాంజి నేయులు, రమణ, ఓబులేసు, ఓబుళపతి, సూరి తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

ప్రభుత్వ పల్లెపండుగతో గ్రామాల అభివృద్ధి

- ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లెపండుగతో గ్రామాలు అభివృద్ధిచెందు తాయని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి పాటు పడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని దేవర పల్లిలో జరిగిన గ్రామ సభలో ప్రజల సమస్యలను తెలుసు కుంటూనే రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంపిడిఓ తేజోష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను చేపడుతోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కృష్ణకుమార్, సర్పంచు సూర్యనారాయణ, కార్యదర్శి మునీంద్ర, ఏపిఓ మల్లేశ్వరి, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ

కెజిబివి నాన్ టీచింగ్ ఉద్యోగాల దరఖాస్తులు స్వీకరణ పూర్తి।- ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజి బివిలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ సిబ్బంది నియామకం కొరకు దరఖాస్తు స్వీకరణ గడువు ముగిసినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. మంగళవారం (15) నాటికి మొత్తం దరఖాస్తులు 40 వచ్చినట్లు అందులో గ్రేడ-4 కెజిబివికి హెడ్ కుక్‌కు-2, గ్రేడ-3లో రెండు, గ్రేడ-4లో మూడు, గ్రేడ-3లో ఏడు, గ్రేడ-4లో రెండు, నైట్ అండ్ డే వాచ్‌మెన్ గ్రేడ-3లో రెండు, గ్రేడ-4లో జీరో, స్వీపర్ గ్రేడ-3లో ఆరు, గ్రేడ-4లో జీరో, చౌకీదార్ గ్రేడ-3లో జీరో, గ్రేడ-4లో మూడు, ఇతర మండలాల నుంచి హెడ్‌కుక్‌కు రెండు గ్రేడ-3లో, అసిస్టెంట్ కుక్-2 గ్రేడ-3లో గ్రేడ-4 ఒకటి, నైట్ అండ్ డే వాచ్‌మెన్ గ్రేడ-3లో ఐదు, గ్రేడ-4లో జీరో, స్వీపర్-2 గ్రేడ-3లో, గ్రేడ-4లో జీరో, చౌకీదార్ గ్రేడ-3లో జీరో, గ్రేడ-4లో మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఎంఈఓ నరసింహరాజు

కక్కలపల్లి వంకలో పెరుకుపోయిన చెత్త,మట్టీ తొలగింపు

అనంతపురం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి, రుద్రంపేట, కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని వంకలో పెరుకుపోయిన చెత్త, పూడికను అధికారులు జెసిబిలతో తొలగింపు చేశారు. బుధవారం మూడు పంచాయి తీలోని వంకలో జగుతున్న మట్టీ తీత పనులను వర్షం కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా డియల్‌పిఓ సుమన జయంతి,ఈఓఆర్‌డీ వెంకట నాయుడు,కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలియ జేయడంతో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వర్షాల సమయంలో పంచాయితీలోని ప్రజలు ఎవరు వంకలో పెరుకు పోయిన చెత్త,పూడిక సమస్యతో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడ ంతో వెంకటనే స్థానిక నాయకులతో కలసి వంక పరిసిరాలలో పెరుకపోయిన చెత్తను, మట్టీ పూడికను జెసిపిలతో రెండొవ రోజు పనులు చేయిస్తు చెత్తను,మట్టీని తొలగించడం జరుగుతుం దన్నారు. వంకలో పెరుకపోయిన మట్టీ,చెత్త తొలగిస్తే ఎంత వర్షం వచ్చిన నీరు అంత సజావుగా ముందుకు వెళ్ళిపోతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కక్కలపల్లి మాజీ సర్పంచ్ శంకర్,సిబ్బంది పాల్గొన్నారు.

వంకలో చెత్తను,మట్టీ తొలగింపు పనులను పరిశీలిస్తున్న అధికారులు

కొర్రకోడు, హంపాపల్లి గ్రామాల్లోపాలం పిలుస్తోంది

కూడేరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని కొర్రకోడు, హంపాపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారంపొలం పిలుస్తోంది కార్యక్రమంరైతులు అధికారులు ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియజేశారు. అలాగే వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, మట్టి పరీక్షల ప్రాతిపదికగా సమగ్ర ఎరువుల యాజమాన్యం, ప్రత్యామ్నాయ పంటలు సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించిరైతులకు తెలియజేసినట్లు వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏకిల రామాంజి, ప్రకాష్‌నాయుడు, మారుతి, రామాంజి, మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, ఉద్యానశాఖ అధికారి నెట్టికంటయ్య, విహెచ్ఏ రాజకుమార్, ఏపిసిఎన్ఎఫ్ స్బింది గ్రామ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కందిపంటను పరిశీలిస్తున్న వ్యవ